1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | మార్చి 04, 2025 | www.navatelangana.com

ప్రజావాణికి 86 ఫిర్యాదులు

-కలెక్టర్ విజయేందిర బోయి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ అన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమ స్యలను కలెక్టర్ పాటు అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్ సరఫరా,తాగు నీటి సరఫరా పై దృష్టి సారించాలని కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. మండలంలో గ్రామాలు,హ్యాబిటేషన్ లలో విద్యుత్ సరఫరా,తాగు నీరు సమస్య లేకుండా వేసవి ముగిసే వరకు పర్యవేక్షించాలన్నారు.చిన్నచిన్న రిపేర్ లు, అత్యవసర పనులకు నిధులు అవసరం ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రిపేర్ లకు నిధులు మంజూరు చేసినట్లు విద్యార్థినీ,విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు పూర్తి ఫీజు మార్చి 31 లోగా చెల్లిస్తే 25 శాతం రాయితీ పొందవచ్చని గుర్తు చేశారు.ప్లాట్ యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్లాట్ క్రమ బద్ధీకరణ చేసుకోవాలన్నారు. దరఖాస్తులు పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు,ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు త్వరగా వెరిఫికేషన్ నిర్వహించాలని సూచించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎంపీటీసీ కన్నుమూత..

నవతెలంగాణ-గండీడ్

మండలంలోనిచిన్నవార్వాల్ గ్రామానికి చెందిన సానేంరామయ్య సోమవారం మృతి చెందారు.గతంలో సర్పంచిగా,ఎంపీటీసీగా గ్రామానికి ఎన్నో సేవలు అందించారని,ఆయన మృతి తీరని లోటుఅని మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా అన్నారు.ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండమోని పెద్ద వెంకటయ్య, ఆంజనేయులు గౌడ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కష్లాపూర్ ఆశన్న,గ్రామ సీనియర్ నాయకులు గొల్ల యాదయ్య,మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప,శంకర్ గౌడ్,ఇక్బాల్,పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఒకటే ఫిర్యాదు:ఎంపీడీవో

నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల కేంద్రములోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు హాజరు అయ్యారు ఫిర్యాదు అందింది అని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్నా మండల స్థాయిలో సంబంధించిన ప్రతి అధికారి సోమవారం ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని తమ సమస్యలను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసులు గాయత్రి ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఏపీఎం జీవరత్నం ఏపీఓ జ్యోతి వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ విద్యుత్ ఏఈ సంతోష్ వైద్య అధికారులు పంచాయతీ రాజ్ శాఖ అబ్కారీ శాఖ పోలీసు శాఖ అటవీ శాఖ శిశు సంక్షేమ శాఖ విద్యా శాఖ సంబంధించిన అధికారులు హాజరయ్యారు.

దర్గాను తొలగించాలని గ్రామస్తుల ఫిర్యాదు

నవతెలంగాణ -నవాబ్ పేట..

నవాబు పేట్ మండలపరిధిలో ఉన్న యన్మన్ గండ్ల గ్రామ సమీపంలో ఉన్న 325 సర్వే నంబర్ లో గత కోన్ని సంవత్సరాలుగా దర్గా ఉండేది దానిని కొందరు తొలగించి వేరొకచోట నిర్మించడం జరిగిందని గ్రామస్థులు సోమవారం మండల తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గాను ఒకచోట నుండి మరొక చోటకు మార్చడానికి ఉండదు కానీ మాజీ సర్పంచ్ రావుఫ్ షరీఫ్ కుమారుడైన రియాజ్ అనే వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఆ భూమిని అమ్మగా పురాతన కాలం నుండి ఉన్న దర్గాను తీసి వేరే ఒక చోట నిర్మించడం జరిగిందన్నారు. పక్కనే ఉన్న 330 సర్వే నంబర్ లో ప్రభుత్వం భూమిలో నిర్మించడం జరిగిందన్నారు.పట్టా పొలంలో ఉన్న దర్గాను తీసి ప్రభుత్వం భూమిలో నిర్మించడంతో యన్మంగండ్ల గ్రామానికి చెందిన వ్యక్తులు అనుమానం వ్యక్తం చేస్తూ సోమవారం మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.దర్గాను కూల్చి వేరే చోట నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎండి అమిద్ మహేక్, జమీల్, కోస్గి రాజు, నర్సింలు, రాజు, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి.

- మండల ప్రత్యేక అధికారి, శంకరాచారి

నవతెలంగాణ నవాబ్ పేట

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వచ్చే వేసవికాలం సందర్భంగా గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వెంటనే తమ గ్రామాల్లోని కాలనీలలో సంప్రదించి ప్రజలకు సంబంధించిన సమస్యలపై వివరాలు సేకరించి తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ సిబ్బందితో మండల ప్రత్యేక అధికారి శంకరాచారి ఎంపీడీవో జయరాం నాయక్ తో కలిసి హాజరై మాట్లాడారు.తాగునీటి సమస్యలపై వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ బద్రు నాయక్ ఏపీఓ జ్యోతి ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ శమీవుల్లాఖాన్ ఉపాధి హామీ సిబ్బంది. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా మొరం మట్టి తరలింపు ..?



నవాబ్ పేట : మండల కేంద్రంలో మరికల్ రోడ్డు మార్గంలో ఓ పోలం నుంచి దర్జాగా మొరం మట్టిని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నుంచే తరలిస్తున్నారు.ఈ తతంగం అంతా పట్టపగలే మట్టిని తరలించడం ద్వారా గమనార్హం.ఇదంతా అధికారులను కళ్ళు కట్టినట్లుగా జేసీబీ సహాయంతో ట్రాక్టర్ లపై నింపి తరలిస్తున్నారు. సంబంధించిన అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని మొరం మట్టిని తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రిసెప్షన్ ఫంక్షన్‌లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరు

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని కుర్ర తండా.వాయుకుంట తండాలల్లో ఈదమ్మ గడ్డ తండా రెడ్డి అన్నయ్య కుమారుడు పవన్ రిసెప్షన్ ఫంక్షలోను మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి సోమవారం హజరైయ్యారు. ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాసరావు, మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి, దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి, నేరేళ్లపల్లి మాజీ ఎంపీటీసీ లింగు నాయక్, గోపాల్ రెడ్డి పలువురు పాల్గొన్నారు

వైభవంగా మైసమ్మ వార్షికోత్సవం

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవత దేవాలయ16వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం భక్తిశ్రద్ధలతో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి నర్సింహులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం గణపతి పూజ, ధ్వజారోహణం,కలశాభిషేకం చేశారు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది గొర్ల గోపాల్ పూజారులు భార్గవ్ శర్మ ,శ్రీకాంత్ శర్మ కమిటీ సభ్యులు పాశం రామస్వామి గడ్డమీద మల్లేష్ కేతవత్ మెయ్య పాశం శివరాజు బొప్పటి రవీందర్ ఉలికే ఆంజనేయులు, పిచ్చకుంట్ల శాంతయ్య, అంకం రమాదేవి, మురుగని బాలకృష్ణయ్య,కట్టబాలస్వామి,రవి ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, నరేందర్, కమ్మరి శీను,బక్క బాలయ్య , మైనుద్దీన్ కట్ట వీరాంజనేయులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ జానకి

నవతెలంగాణ -మహబూబ్ నగర్

వివిధ కేసులలో శిక్షలు అనుభవిస్తున్న బాధితులకు జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి ఒక ప్రకటనలు తెలిపారు. వివాదాలు ఒకసారి ప్రారంభమైతే, జీవితాంతం కొనసాగుతూనే ఉంటాయి. కానీ, వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుంటే, శాంతి సాధ్యమవుతుందన్నారు. రాజీమార్గమే రాజమార్గం అనే సూత్రాన్ని అనుసరించి,వివాదాలను చక్కదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశం అని అన్నారు.జిల్లాలో వివిధ రకాల రాజీపడదగిన కేసుల్లో ఉన్న కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ, ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో, మార్చి 8వ తేదీ వరకు మహబూబ్ నగర్ ,జడ్చర్ల కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. యాక్సిడెంట్ కేసులు,. చీటింగ్ (మోసం) కేసులు, కొట్టుకున్న కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు,. చిన్న చిన్న దొంగతనం కేసులు,. కరోనా సమయంలో నమోదైన కేసులు7. డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులు, ఇతర రాజీపడదగిన కేసులు, మీకు తెలిసిన వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే, వీటిని జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడానికి ఫిర్యాదు దారుడు ,నిందితుడు ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలని తెలిపారు.

వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి
- మార్చి 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు
- మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు
- జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలి
- పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఇంటర్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ,మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా, పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను 22483 మంది విద్యార్థులు రాయనుండగా, పదవ తరగతి పరీక్షలను 13,038 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు.ఇంటర్ పరీక్షల కోసం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, పదో తరగతి పరీక్షలకు 60 పరీక్ష కేంద్రాలు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు,సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు నిర్వహించే మార్చి5 నుంచి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలన్నారు.,సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించగా, ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఆర్టీఓ అధికారులు పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్లేందుకు సరైన వాహనాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీ నిర్వహించి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.తహశీల్దార్ లు/డిప్యూటీ తహసీల్దార్లను/గెజిటెడ్ అధికారులను,సబ్ ఇన్స్పెక్టర్‌లను పది తరగతి పరీక్షలకు ఫ్లయింగ్ స్క్వాడ్లుగా నియమించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్ ,పదో తరగతి రెండు పరీక్షలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు.ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.పరీక్ష కేంద్రాలకు పోలీస్ స్టేషన్ నుంచి పరీక్ష రోజు ప్రశ్న పత్రాలు తీసుకు వెళ్లేందుకు,పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకు వెళ్లేందుకు ఇంటర్మీడియట్ విద్య అధికారులు,పోస్ట్ ఆఫీస్ అధికారులు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా జిల్లాలో ఇంటర్, పది తరగతి పరీక్షల సందర్భంగా ఎలాంటి పేపర్ లీకేజీ, మాస్‌కాపీ ,మాల్‌ప్రాక్టీస్ వంటివి జరగకుండా చూడాలని, ప్రైవేట్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన ఆదేశించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్పీ.రాములు,అర్‌డీఓ నవీన్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కౌసర్ జహన్ ,జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, విద్యుత్ ,మెడికల్, ఆర్టీసీ, ట్రాన్స్‌పోర్టుసమాచార, పోస్టల్, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

8న మహిళా దినోత్సవ సెమినార్లు

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినవిధంగా చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పై సీఎం మౌనం వీడాలని తక్షణమే అంబేద్కర్ అభయహస్తానికి మార్గదర్శకాలు ప్రకటించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ అరుంధతి భవన్ లో జరుగుతున్న కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాల ముగింపు సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అతిమెల మాణిక్యం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మనువాదం.దళిత మహిళా హక్కులు అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు మహిళల అణిచివేతకు మహిళల గ్యాంగ్ రేపులు అత్యాచారాలు హింస పెరగడానికి మనువాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్న ఆర్ఎస్ఎస్,బీజేపీ విధానాలే ప్రధాన కారణమన్నారు.జోతిభా పూలే అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకోని రాష్ట్రవ్యాప్తంగా కులవివక్ష అంటరానితనం ఏ గ్రామంలో ఉన్న సమగ్ర అధ్యయనం చేసి దానిపై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో పురోభివృద్ధి చెందినప్పటికీ చంద్రయాన్ ప్రయోగం జరిగినప్పటికీ నేటికీ కులవక్ష అంటరానితనం కొనసాగడం దేశం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ఏడాదికి 750 కోట్ల రూపాయల చొప్పున కేటాయించాలన్నారు.సమావేశంలోకేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం అడివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య నందిపాటి మనోహర్ ,ఆరూరి కుమార్, డి. రాధాకృష్ణ, ఎం ప్రకాశ్ కరత్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు టి.సురేష్,మంద సంపత్, డి దినకర్ ,డి రామ్మూర్తి,వివిధ జిల్లాల కార్యదర్శులు పులిజాల పరుశురాములు ఎన్ బాలపీరు బి బాలకిషన్ గుర్రం దేవేందర్, మల్కయ్య టి దేవదానం, యం శ్రావణ్, మర్రి నాగేశ్వరరావు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు,నాయకులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం అసెంబ్లీలో చట్టం చేయాలి

- జాతీయ వికలాంగుల ఐక్యవేదిక

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం ఇచ్చేందుకు ప్రత్యేక స్థానాలు కేటాయిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని జాతీయ వికలాంగుల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు.సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహబూబ్ నగర్ కమిటీ విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు టి మధుబాబు అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ఈ సందర్భంగా సంఘం రాష కార్యదర్శి యం అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు కురుమూర్తి మాట్లాడుతూ 2012 నుంచి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, దీనితో వికలాంగులు ఎట్లా బ్రతుకుతురని ప్రశ్నించారు. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెంచిన మోడీకి వికలాంగుల పెన్షన్స్ పెంచాలానే ఆలోచన ఎందుకు రావడం లేదన్నారు. 2015డిసెంబర్ 3న అర్భటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం అమలుకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధులు బడ్జెట్లో ఎందుకు కేతాయించలేదని అన్నారు.2025-26 కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి చూపినరాని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 0.025 శాతం కేటాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. మోడీ పాలనలో కేటాయించిన నిధుల్లో 2020-21లొ 64శాతం, 2021-22లొ 86శాతం, 2022-23లొ 79 శాతం, 2023-24 లొ 93 శాతం విడుదల చేయకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు మోడీ ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు.వికలాంగుల కోసం అమలు అవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిందన్నారు. స్కీం ఫర్ ది ఇంప్లిమెంటేషను ఆఫ్ పర్సన్ విత్ డిజేబుల్స్ యాక్ట్ పథకానికి కేటాయింపులు, తగ్గించడం ఆందోళన కల్గిస్తున్నదన్నారు. 2022-23లొ 250.39 కోట్లు, 2024-25లొ 135.33 కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్లో 115.10 కోట్లకు తగ్గించరని అన్నారు.గత బడ్జెట్లో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు 758.01 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్ లొ 741.80 కోట్లకు తగ్గించారని ఆరోపించారు..మానసిక వికలాంగుల కోసం అమలవుతున్న తెలిమెంటల్ హెల్త్ పోగ్రామ్ కోసం గత బడ్జెట్ లొ 90కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్ లొ 79.60 కోట్లకు తగ్గించారు.పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సులను విస్మరించరని అన్నారు.స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి,మండల ప్రజా పరిషత్ లలో 1080 మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయి.రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశముందన్నారు.2025 మార్చి 1 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి మధుబాబు,కార్యదర్శి రామకృష్ణ,నాయకులు పారిజాత, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

నవ తెలంగాణ - మిడ్జిల్



మాజీ ప్రధాని ఇందిరగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్క చిత్రపటాలకు టీపీసీసీ కోఆర్డినేటర్ కొప్పుల మధు ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు తో కలిసి పాలాభిషేకం చేశారు.సోమవారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని ఉపాధిహామీ కూలీలకు ఆరువేలరూపాయలు కూలీల బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం జమచేసిన సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.సందర్భంగా మధు మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఉపాధి హామీ కూలీలు పట్టించుకోలేదని తెలిపారు. మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 50 సంవత్సరాలుగా మరొక పార్టీ కండువా మార్చకుండా కాంగ్రెస్‌కి సేవలందిస్తున్న సీనియర్ నాయకులు లింగం గౌడ్ ఏఐసీసీ అధ్యక్షులుగా రాజీవ్ గాంధీ ఉన్నపుడు పార్టీ సభ్యత్వం తీసుకొ న్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ గెలుపు సాధ్యమైనదన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా నాడు ఇదే ఉపాధి హామీ కూలీల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాని గెలిపించండని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రతి గడపకు తెలుపాలన్నారు. ప్రజలు అభివృద్ధి వైపు ఆలోచించాలని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో మన ప్రజా ప్రభుత్వం మన పాలమూరు ముద్దు బిడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని ఉన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు సుగుణమ్మ, సరోజ, లక్ష్మమ్మ, ఇదమ్మా, చేన్నమ్మ, నరసమ్మ, మంగమ్మ, అనిత,రాధా, అలివేల,యశోద, కిష్టమ్మ, బుచ్చమ్మ, లక్ష్మమ్మ, యాదమ్మ, పుల్లమ్మ, అమ్మతమ్మ, పార్వతమ్మ, అలివేల, మమత, వెంకటయ్య, బాలకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాఠశాలలో చదివే విద్యార్థులను క్రమశిక్షణతో పెట్టే విధంగా స్వయం పరిపాలన దినోత్సవాలు పోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రవికుమార్ అన్నారు. మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ అనుభవాలను విద్యార్థులకు చెబుతూ విద్యార్థులుగా క్రమశిక్షణతో వ్యవహరించాలని రోజూ పాఠాలను బోధించే ఉపాధ్యాయులు ఎంతో శ్రమకోర్చి ప్రిపేర్ అయ్యి బోధించే పాఠాలను శ్రద్ధగా విని అందరం కలిసి పాఠశాలకు మంచి పేరు తెద్దామన్నారు.ప్రధానోపాధ్యాయులుగా రికిత,కలెక్టర్‌గా ఎస్.పల్లవి, ఆర్.జె.డి.గా జనని,డీఈఓగా స్నేహలత, ఎంఈఓగా కీర్తన,ఉపాధ్యాయులుగా అంజలి,శైలజ,మనీషా,శివాని, అనూష,అశ్విని, సింధు, సంధ్య,అఫ్రీన్ బేగం,హరిక,చందన, వెంకటేశ్వరీ, నందిని,జె.చైతన్య,జె.శిరీష మొత్తంగా 36 మంది స్వయం పరిపాలన దినోత్సవంలో ఉన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రవికుమార్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,నర్సప్ప, అన్వరుద్దీన్, కల్యాణి ,శ్రీరాములు, మధుసూధన్, జగదీష్గౌడ్, వెంకటయ్య ,వెంకటేష్,మల్లేష్,హన్మంతు,అక్తర్ హుస్సేన్,గోపికృష్ణ,శ్రీరాములు,శైలజ తదితరులు పాల్గొన్నారు.



భార్య చేతిలో భర్త హతం

నవతెలంగాణ -హన్వాడ

భర్త ను చంపితే రైతు భీమా క్రింద ఐదు లక్షలు వస్తాయని ఆలోచనతో భర్తను భార్య కుమారుడు హత్య చేసిన సంఘటన ఆదివారం రాత్రి ఇబ్రహీంబాధలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ (43). రోజు పనికి వెళ్లి యధావిధిగా ఇంటికి వచ్చాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో భార్య లక్ష్మి, కుమారుడు రామకృష్ణ కలిసి హత్య చేశారని పోలీసులు తెలిపారు. ఇంతకుముందు ఇంటి పేరు మీద ప్రైవేట్ వ్యక్తుల దగ్గర నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నా వారు ఈ మధ్యన డబ్బులు ఇవ్వాలని అడిగారని సమాచారం దీంతో భర్తను చంపితే ప్రభుత్వం నుండి రైతు బీమా క్రింద ఐదు లక్షల వస్తాయని ఆలోచనతో భర్తను చంపినట్టు స్థానికులు చేప్పారన్నారు.మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సేవాలాల్ సేన నవాబుపేట మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ నవాబ్ పేట

సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూఖ్య సంజీవ్ నాయక్ పిలుపు మేరకు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ నాయక్,రాష్ట్ర నాయకులు కె.హరి నాయక్, అసెంబ్లి ఇన్చార్జి చందు నాయక్ ల ఆద్వర్యంలో నవాబుపేట మండలం కేంద్రంలో సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగినది.మండల అధ్యక్షులుగా సీతమ్మ తండా,యన్మన్ గండ్ల గ్రామవాసి వడిత్యావత్ శ్యామ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు మండల ఉపాధ్యక్షులుగా వెంకట్ నాయక్, ధర్మజాగారణ మండల అధ్యక్షులుగా గజ్జ శంకర్ నాయక్, మండల కోశాధికారిగా శంకర్ నాయక్, మండల రైతుసేన ఉపాధ్యక్షులుగా కె.ప్రభాకర్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల అనుబంధ కమిటీ సభ్యులు దేశ్య నాయక్,హాథిరాం నాయక్,ప్రకాష్ నాయక్, వినోద్ మహారాజ్,చందు నాయక్,రవి నాయక్,మంగ్య నాయక్,లస్కర్ నాయక్,నారాయణ నాయక్,ఆర్ ఎం పి రమేష్ నాయక్,ఆర్మీ గణేష్,వి.బిక్షు నాయక్ తదితర యువకులు ,నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON' BLE PRINCIPAL DISTRICT JUDGE AT:MAHABUBNAGAR G.W.O.P.NO. 3 OF 2025

Between:
Vadiyala Keerthi W/o Late Ajithkumar Deshmukh, age about 35 years, Occ: House hold, R/o H.No.2-3-29, Vepurigeri, Mahabubnagar, resently residing at H.No.5-2-84, Plot No.214, Medical & Health Colony, Vanastha lipuram, Sahebnagar, Hyderabad - 500070.
...Petitioner.
And
Whom so ever Concerned.
...Respondents.

To
Whom so ever concerned

NOTICE

Take notice that the above GWOP filed by the petitioner to appoint the petitioner as guardian for the minor child namely Ishaanvi Deshmukh D/o Late Ajithkumar Deshmukh,age 6 years,Occ: Student, R/o H.No. 2-3-29.
Vepurigeri,Mahabubnagar,Presently residing at H.No.5-2-84, Plot No.214, Medical & Health Colony, and permit the petitioner to sell the petition schedule property for providing better education, meet day to day expenses and also for well being of minor child alone herein and it is posted on 28-03-2025 for appearance of any person interested to oppose either in person or through counsel, duly instructed, in case failed to appear before the Hon'ble court on 28-03-2025 at 10:30 A.M.thepetition will decided on merits.

SCHEDULE OF PROPERTY

All that house / Shops bearing Nos, 2-3-28, 2-3-28/1, 2-3-28/2 and 2-3-28/3 Extent of 182.00 Sq. yards situated at Vepurigeri, Mahabubnagar Municipality & District, in the said schedule property the petitioner and her minor daughter Ishaanvi Deshmuk are having ¼ share each and

bounded by :
East : H.No.2-3-68,
West: 12.'6"Road,
North : H.No.2-3-29,
South : Road,

"By the order of the Hon'ble court"
Sd/-
K SAIPRASAD REDDY
S.PRASHANT
ADVOCATES
JADCHERLA, MAHABUBNAGAR
@ 9666179993, @ 9848225908

IN THE COURT OF DISRTICT JUDGE AT : MAHABUBNAGAR I.A.No. 1563 OF 2024 IN A.S.No. of 2024

Between:-
Sangu Sudharshan
..... Petitioner/Appellant
And
Verur Muralidhar
..... Respondent/Respondent
S. Raghavender Reddy and Others
..... Respondents/Respondents

NOTICE

To
Verur Muralidhar S/o Rachappa, Age:55 years, Occ: Business, R/o H.No.6-2-2, Hanumanpura, Mahabubnagar Proper and District.
..... R1

Whereas the above petitioner Sangu Sudharshan has filed the above petition against you above mentioned R1 for condonation of delay in preferring appeal agains the judgment and decree in O.S.No.105 of 2014, Dated 30th day of August, 2024. the petition stands posted on 20`03`2025 for your appearance. You are hereby directed to appear before the above court on said date at 10:30 am either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE COURT //
Counsel for Petitioner
B. RAMNATH GOWD
Advocate,
Mahabubnagar.
Cell: 9440445846.

IN THE COURT OF DISRTICT JUDGE AT : MAHABUBNAGAR I.A.No. 1582 OF 2024 IN A.S.No. of 2024

Between:-
S.Raghavender Reddy
..... Petitioner/Appellant
And
Verur Muralidhar
..... Respondent/Respondent
Sanga Sudharshan and Others
..... Respondents/Respondents

NOTICE

To
Verur Muralidhar S/o Rachappa, Age:55 years, Occ: Business, R/o H.No.6-2-2, Hanumanpura, Mahabubnagar Proper and District.
..... R1

Whereas the above petitioner Sangu Sudharshan has filed the above petition against you above mentioned R1 for condonation of delay in preferring appeal agains the judgment and decree in O.S.No.105 of 2014, Dated 30th day of August, 2024. the petition stands posted on 20-03-2025 for your appearance. You are hereby directed to appear before the above court on said date at 10:30 am either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE COURT //
Counsel for Petitioner
B. VENKATESHWARLU
P. VINOD KUMAR
Advocate,
Mahabubnagar.
Cell: 7013965132.

పంటలకు సకాలంలో నీరందించేందుక చర్యలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో సాగుచేసిన యాసంగి పంటలకు సకాలంలో నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యాసంగి పంటలు, ప్రాజెక్టులలో నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ బోర్లకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలను తరచుసందర్శిస్తూ నాణ్యమైన భోజనం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన చర్య లు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే 52శాతం అధికంగా సాగు చేశారని, రబీలో దాదాపు 90,000 ఎకరాలలో వరి సాగు చేయగా ఈసారి 1.41 లక్షల ఎకరాలలో సాగు చేశారన్నారు. ఏదుల, పెబ్బేరు మండలాలకు కొంత ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని జూరాల, కల్వకుర్తి లిఫ్ట్ నుంచి నీరు వదిలితే సమస్య తీరుతుందని వివరించారు.

స్థానిక సంస్థల్లో వికలాంగులను నామినేట్ చేయాలి

- ఎన్పీఆర్డీ రాష్ట్ర నాయకుడు చెన్నయ్య



నవతెలంగాణ-మదనాపురం

స్థానిక సంస్థలో వికలాంగులను నామినేట్ చేయాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర నాయకుడు కోటకొండ చెన్నయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామంలో సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ వికలాంగులకు నామినేటెడ్ ద్వారా స్థానం కల్పించేందుకు ప్రత్యేక చట్టం ఏర్పాటు కోసం సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం నిర్వీర్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు



నవతెలంగాణ- పాన్‌గల్

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లి గ్రామంలో సీపీఎం బృందం సోమవారం సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, మండల కార్యదర్శి ఎం.బాల్య నాయక్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. ఉపాధి పథకానికి నిధులు తగ్గిస్తూ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. పని చేసిన కూలీలకు 30 రోజులు గడిచిన కూలి డబ్బులు చెల్లించడం లేదన్నారు. పనుల దగ్గర కూలీలకు వసతులు కల్పించడం లేదన్నారు. తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పనులకు నిమిత్తం లేకుండా రూ.600 చెల్లిస్తూ 25 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలో రోజు కూలీ రూ.750 చెల్లిస్తున్నారని ఇక్కడ రూ.250 కూడా ఇవ్వడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. గ్రామాల్లోప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి వాటి పరిష్కారం కోసం దశల వారి పోరాటాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కృష్ణయ్య, సాయిలు, భీమయ్య, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల17 వరకు

క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ- వనపర్తి/ వనపర్తిరూరల్

జిల్లాలో క్షయవ్యాధిగ్రస్తుల గుర్తింపు ప్రక్రియ ఈనెల 17 నాటికి వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఐడిఓసిలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో క్షయ వ్యాధి, మిషన్ మధుమేహ, పిల్లలకు టీకాల కార్యక్రమంపై వైద్య అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారికి ఎక్సరే, స్పూటం పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి రోగు లకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 1.60 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1.26 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని దీనిని వందశాతం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 281 మంది క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది. క్షయ వ్యాధిగ్రస్తులతో కాంటాక్ట్‌లో ఉంటూ వారికి పూర్తి చికిత్స అందించి వ్యాధి నుంచి విముక్తి కల్పించాలని సూచించారు. వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఇప్పటికే ఖరీదైన మొబాయిల్ ఎక్సేర్ మిషన్లు కొని ఇవ్వడం జరిగిందన్నారు.

మిషన్ మధు మేహ పై సమీక్షిస్తు జిల్లాలో 2.30 లక్షల మందికి మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించేందుకు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు లక్ష మందికి మాత్రమే పరీక్షలు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన వారిని ఈ నెల 20 వరకు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. మధుమేహంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి, ఎలాంటి పానీయాలు తీసుకోవాలి అనే విషయాల పై అవగాహన కల్పించి జిల్లాలో మధుమేహం వ్యాధిగ్రస్తుల సంఖ్య తగ్గించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 23 వేల మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. పిల్లలకు సమయానుసారం ఇవ్వాల్సిన టీకాలు సకాలంలో ఇవ్వాలని సూచించారు. పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలు ఏ ఒక్కటి పెండింగ్ ఉండకూడదని ఆదేశించారు.

కొన్ని గ్రామాల్లో టీకాలు ఇవ్వడంలో లక్ష్యం సాధించకపోవడంపై మెడికల్ అధికారులను ప్రశ్నించారు. గర్భిణీలకు సకాలంలో ఏఎన్‌సి నమోదు చేయించడం, వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగేవిధంగా కృషి చేయాలని ఆదేశించారు. గర్భిణీల నమోదు సరిగ్గా చేయని ఆశా వర్కర్ల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలియో రహిత సమాజం కొరకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ క్యాలెండర్ ను వైద్య సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. జిల్లా వైద్య అధికారి డా.శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్, డా.పరిమళ, డా.రామచంద్ర రావు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

వైద్య ఆసుపత్రులు, డయఙ్ఞస్టిక్ సెంటర్లు నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వనపర్తి జిల్లాలో కొత్తగా ప్రైవేట్ ఆసుపత్రులు, డయఙ్ఞస్టిక్ సెంటర్లు, డెంటల్ ఆసుపత్రులు నెలకొల్పేందుకు అనుమతుల కొరకు పెట్టుకున్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించింది. దరఖాస్తుల్లో పొందుపరచిన విషయాలు, ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాలు, డాక్టర్ల వివరాలను కమిటీలో క్షుణ్ణంగా పరిశీలించారు. క్లినికల్ యాక్ట్ ప్రకారం అన్ని సరిగ్గా ఉన్న వాటికి అనుమతులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, డిఎస్పీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి

నవతెలంగాణ-వీపనగండ్ల

గోపాల్ దిన్నె పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి డిమాండ్‌చేశారు. మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలోని పాఠశాల, అంగన్వాడి సెంటర్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ గ్రామీణ స్థాయిలో ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారన్నారు. అందులో భాగంగానే గోపాల్ దిన్నె గ్రామంలో యూపీఎస్ పాఠశాలను, రెండు అంగన్వాడీ సెంటర్లలో సర్వే చేశామన్నారు. పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ముగ్గురు మాత్రమే ఉన్నారన్నారు. మిగతా పోస్టులు ఖాళీగా ఉండటంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించి విద్య బోధించాలని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రెండు అంగన్వాడీ సెంటర్‌లో సొంత భవనాలు లేక చిన్నారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పోగుల వెంకటయ్య, రంగస్వామి గౌడ్, పేట రాముడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంకు విద్యార్థిని చిరు కానుక



నవతెలంగాణ- వనపర్తి

పాన్‌గల్ మండలం గోప్లాపురం గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని కావేరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉన్న అభిమానంతో ఆయన చిత్రపటం వేసి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి చేతుల మీదుగా ఆదివారం వనపర్తికి వచ్చిన సీఎంకు అందజేసి అభిమానం చాటుకుంది. ఈసందర్భంగా మంత్రులు భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డివిద్యార్థిని కావేరిని అభినందించారు. కావేరి తండ్రి నానమోని మన్నెం వనపర్తిలో టైలర్ షాప్ నిర్వహిస్తున్నాడు. టైలరింగ్ చేస్తూ తన ఇద్దరి కూతురులైన కావేరి, ప్రియాంక లను బీటెక్ చదివిస్తున్నారు. వారు ఇలాంటి చిత్రాలను వేస్తున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

ఎన్పీఆర్డీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా భాగ్యలక్ష్మి



నవతెలంగాణ-వనపర్తి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళా విభాగం వనపర్తి జిల్లా కన్వీనర్‌గా పి.భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని మహిళ సంఘం కార్యాలయంలో సోమవారం ఎన్పీఆర్డీ మహిళా విభాగం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా వికలాంగుల పట్ల సమాజం చిన్నచూపు చూస్తుందని అన్నారు. లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్న వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందుతుందన్నారు. మహిళా వికలాంగులకు భరోసా కల్పించేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. డ్వాక్రా సంఘాల మాదిరిగానే మహిళా వికలాంగులతో ప్రత్యేక గ్రూప్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ.6వేలకు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు వికలాంగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.కన్వీనర్‌గా పి.భాగ్యలక్ష్మి, కో కన్వీనర్స్ ఏ. లక్ష్మి, కె.లక్ష్మి, రాధికా, మంగమ్మ, కె.భాగ్యలక్ష్మి, కమిటీ సభ్యులు గా కృష్ణ వేణి, యాదమ్మ, నాగమ్మ, అనిఫా బేగం, వెంకటమ్మ, పార్వతి, జ్యోతిలను ఎన్నుకున్నారు.

రాయితీ అవకాశాన్ని వినియోగించుకోండి

నవతెలంగాణ-ఆత్మకూరు

పురపాలక ప్రజలు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ 25శాతం తగ్గింపు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి1, 2025 నుండి ,మార్చి 31,2025 వరకు పొడిగించిందన్నారు. కావున 2020 సంవత్స రంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్లు యజమానులు, మార్చి 31 వరకు ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందాలని పేర్కొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇంగ్లీష్ లెక్చరర్ ఏ.కురుమూర్తి తన సొంత ఖర్చులతో ఎంసెట్, టీటిసి మెటీరియల్‌ను సోమవారం అందజశారు. ఈ సందర్భంగా ఆకస్మిక తనిఖీకి వచ్చిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య , తోటి లెక్చరర్లు ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి కురుమూర్తి లెక్చరర్ కురుమూర్తిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తైక్వాండో విద్యార్థులకు మెడల్స్ అందజేత



నవతెలంగాణ -మదనాపురం

తైక్వాండో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ముందు ముందు మరెన్నో బహుమతులు పొందాలని తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ నెల1,2వ తేదీలలో హైదరాబాద్ లోని కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన టోర్న మెంటులో కొత్తకోట, మదనాపురం మండలాల విద్యార్థులు ప్రతిభను కన బరచి మెడల్స్ సాధించారన్నారు. వీరికి తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతుల మీదుగా మెడల్స్ అందించి అభినదించినట్లు వెల్లడించారు. అదే విదంగా విద్యార్థులను సీనియర్ మాస్టర్స్ పెంటన్న ,నరేందర్ సాగర్ ,శీను, సంతోష్ ,నరేష్ నాయుడు ,రమేష్ రెడ్డి, మాధవ్ ,శివయ్య,యాదగిరి తదితరులు అభినందించి కొనియాడారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి/ వనపర్తి రూరల్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నీరా కేఫ్‌ను కార్పొరేషన్‌కు అప్పగించాలి

- గౌడజన గీతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామన్ గౌడ్



నవతెలంగాణ-పెబ్బేరు

గత ప్రభుత్వం నెక్లెస రోడ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్‌ని గౌడకార్పొరేషన్‌కు అప్పగించాల్సిందేనని గౌడజన గీతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామన్‌గౌడు డిమాండ్ చేశారు. సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ ల మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీరా కేఫ్ నీ ఖాళీ చేయించడం వెనుక రాష్ట్ర అబ్కార్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉండి టూరిజం ఎండీ ప్రకాష్ రెడ్డి ద్వారా ఉత్తర్వులు చేయించారని ఆరోపించారు. గౌడకులస్తులపై కక్ష సాధించాలి చూస్తే గౌడ్ల సత్తా చూపాల్సివస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్మికులకు కేటాయించిన 25 కోట్ల రూపాయలతో టాడి కార్పొరేషన్ ద్వారా దీని కోసమే ఖర్చు చేశారు అని, ఈ కేఫ్ లో 6 స్టాల్స్, ఒక హాల్ ని రెంట్ కు ఇచ్చి ఒక స్టాల్ నీరాకు కేటాయించింది. ప్రైవేటు సంస్థ తేనీరా పామ్ ప్రోడక్ట్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా రూ.160 కి లీటర్ నీరా కొనుగోలు చేసి రూ. 300 చొప్పున అమ్మి లాభాలు పొందిందన్నారు. అయినా నష్టాలు వస్తున్నాయని చెప్పి దీనిని తీసివేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో గౌడ్ కుల సమస్య ల సాధన కోసం "గౌడ మహా సభ " ఏర్పాటు చేస్తున్నార్లు చెప్పారు. నీరా కేఫ్ మార్చి 6 న కాళీ చేయాలని నోటీసు ఇచ్చారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గౌడ, కల్లుగీత సంఘాలు ఆందోళనకు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కల్లుగీత కార్మికులకు బడ్జెట్లో కేటాయించిన డబ్బులతో కట్టించిన ఈ నీరా కేఫ్ ని టాడి కార్పొరేషన్‌కి అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుపై అధికారపార్టీకి చిత్తశుద్ధిలే కుండా పోయిందన్నారు.

గత సర్కార్ తమను పట్టించుకోలేదని అందుకే గద్దె దింపి ఇంటికి సాగనంపారని కొత్త ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశపడిన వారికి నిరాశే ఎదురవుతున్నదని అన్నారు.

ఈ సమావేశంలో పెబ్బేరు మండలం గౌడసంఘం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఎస్.రంగస్వామి గౌడ్, రమేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, జి. నర్సింహా గౌడ్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌గా గీత, ఆర్‌జేడీగా శివాణి, డీఈఓగా శ్రీలేఖ, ప్రధానోపాధ్యాయురాలుగా శివలక్ష్మి వ్యవహరించగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ స్వయం పరిపాలనా ద్వారా విద్యార్థులు స్కూల్ పని తీరును తమ అనుభం ద్వార తెలుసు కోవడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందుతాయన్నారు. న్యాయ నిర్ణేతలుగా మోహినోద్దీన్ గ్రామ పెద్దలు బాబు స్వరాజ్యం రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలమ్మ ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ ,రమేష్, ఆంజనేయులు, శివాని,అనుష తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

నవతెలంగాణ- తాడూర్



మండలంలోని గుట్టలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ(ముగ్గు పోసే) కార్యక్రమాన్ని ఎంపీడీవో ఏ ఆంజనేయులు లబ్ధిదారులతో ప్రారంభించారు.మేడిపూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలనిలోని మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మెనూ ప్రకారంగా విద్యార్థులకు రుచికరమైన నాణ్యత కూడిన భోజనాన్ని వడ్డించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం మేడిపూరు, పొలుమూరు, గుంత కోడూరు గ్రామాలలో నర్సరీలను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ వెల్దండ

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా అందిస్తున్న స్వయం ఉపాధి రుణాల దరఖాస్తు దరఖాస్తు చేసుకుని రుణాలు పొందాలని కొట్ర గ్రామ కార్యదర్శి భాస్కర్ అన్నారు. మంగళవారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 8 గంటల నుండి విశ్వకర్మ యోజన ద్వారా రుణాల అందించేందుకు అర్హుల నుండి కంప్యూటర్ ఆపరేటర్ సహాయంతో దరఖాస్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ కార్డు, బ్యాక్ అకౌంట్ పాస్బుక్ తీసుకొని ఉదయం 8 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయానికి రావాలని సూచించారు. మహిళలకు కుట్టు మిషన్ తీసుకునేందుకు, మేస్త్రి పని కూలీలు, కులవృత్తుల వాళ్ళు వాళ్ల కుల వృత్తులలో అవసరమైన సామాగ్రి చేసేందుకు రుణాలనుందిస్తారని ఆయన పేర్కొన్నారు. కులవృత్తులకు ఉచితంగా వారికి అవసరమైన సామాగ్రి అందజేస్తారని ఆయన తెలిపారు.

గుండాలలో ముగిసిన చిన్న రథోత్సవం..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారంచిన్న రథోత్సవం ముగిసింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో రథోత్సవాన్ని పూల మాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ సమీపంలోని ముఖ ద్వారం చుట్టూ రథోత్సవాన్ని ప్రదక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ అరుణ్ నాయక్ , నాయకులు పర్వత్ రెడ్డి , ఆలయ అర్చకులు శివ, సంతోష్, నరహరి, సురేష్, బాలస్వామి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన రైతు రైతు బీమా నమోదు..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వేముల శివుడు గౌడు గత నెల లో అనారోగ్యంతో మృతి చెందాడు. శివుడు పేరిట వ్యవసాయ భూమి ఉండడంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న రైతు బీమా లో లబ్ధిదారులుగా ఉన్నాడు. వెల్దండ వ్యవసాయ శాఖ అధికారి శోభారాణి, గ్రామ విస్తీర్ణ అధికారి గణేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం శివుడు గౌడు ఇంటికి వెళ్లి భీమా నమోదు చేశారు.శివుడు గౌడ్ భీమా లో భార్య కృష్ణవేణి నామినిగా ఉండటంతో ఆమె బ్యాంక్ అకౌంట్ తో పాటు ఆధార్ కార్డ్ సేకరించి వ్యవసాయ శాఖ యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రభుత్వం ద్వారా త్వరలో నామిని అకౌంట్లో రూ 5 లక్షల బీమా డబ్బు జమ అవుతుందని వర్క్ పేర్కొన్నారు..

రోడ్డు ప్రమాదంలో గిరిజన యువకుడు మృతి

నవతెలంగాణ- బిజినేపల్లి

నవతెలంగాణ మండలంలోని లట్టుపల్లి పరిధిలోని భీముని తండా చెందిన జటావత్ జాను(34) రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. బిజినపల్లి నుండి సొంత గ్రామానికి బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసిన తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. మృతుడి శవాన్ని నాగర్కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు స్థానిక ఎస్సై కే శ్రీనివాసులు తెలిపారు. మృతుడికి భార్య కవిత కుమారుడు అభి కూతుళ్లు మౌనిక హారిక లు ఉన్నారు. మృతుడు ఇటీవలే శివ మాల ధరించి మూడు రోజుల క్రితం శ్రీశైలం వెళ్లి వచ్చినట్లు తండావాసులు చెప్పి కన్నీటి పర్యంతమయ్యారు. మృతునికి గిరిజన సంఘం నాయకులు గోవింద్ నాయక్, మాన్య నాయక్, అమర్ నాయక్, పూలియా, చందూలాల్, కృష్ణ, రాజు నాయక్ తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ- పెంట్లవెల్లి



మండలంలోని కొండూరు గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవాని ప్రభుత్వ బాలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఉపాధ్యాయుని యొక్క గొప్పతనాన్ని అనుభవాని పంచుకుంటూ ఈ స్వయం పరిపాల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందులో భాగంగా పాఠశాల కాలంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా మారి ఉపాధ్యాయ జీవితాన్ని తెలుసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా ఉపాధ్యాయ బోధనలో ప్రథమ,ద్వితీయ బహుమతులను కూడా చేశామని వారు తెలియజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు భాస్కర్ గౌడ్,నాగరాజు,ఉపాధ్యాయులు కృష్ణయ్య. హనుమంతు,మోహన్ గౌడ్, రుక్మద్దీన్,సరిత,రాఘవేందర్, కరుణాకర్, రూహీన, ముర్తి నాయక్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ

నవతెలంగాణ - వంగూరు



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ పథకం కార్యక్రమంలో భాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల వ్యాయంతో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో సోమవారం వంగూరు మండలంలోని మిట్ట సదగోడు గ్రామంలో రెండు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందని హౌసింగ్ డిఇ ఆనంద్ రెడ్డి తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి నిండు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి ఎంపీడీవో బ్రహ్మాచారి ,తదితరులు పాల్గొన్నారు.

బొప్పాయి పంటను పాడు చేశారని పోలీసులకు రైతు ఫిర్యాదు

నవతెలంగాణ - బల్మూరు



బొప్పాయి పంట కాయలను గుర్తుతెలియని దుండగులు రేగి కంపతో గీకి పాడు చేశారని.. బాధిత రైతు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన అనిల్ అనే రైతు కొండనాగుల శివారులోని 421 సర్వే నెంబర్లో నాలుగు ఎకరాల బొప్పాయి సాగు చేస్తున్నట్లు తెలిపారు. బొప్పాయి పంట పూర్తిగా కాపు కొచ్చిన దశలో గుర్తు తెలియని వ్యక్తులు కొందరు తోటలోకి వచ్చి రేగి మండలతో కాయలపై కొట్టి చిందర వందరం చేశారని వాపోయారు. ఆదివారం రోజు మా నాయనమ్మ చనిపోవడంతో పొలం వైపు రాలేదని ఇదే అదనుగా భావించి కొందరు కాయలను పాడు చేయడంతో పాటు కరెంటు మోటారుకు వైర్లను పీకేసి, తాను చూడకుండా తగిలితే మీద పడేటట్టు మోటర్ నట్టు కూడా తీసి పెట్టారని కొద్దిలో ప్రమాదం తప్పిందని బాధిత రైతు తెలిపారు . ఈ విషయమై చుట్టుపక్కల రైతులను పిలిపించి విచారించి తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు బాధితుడు తెలిపారు.

వేరుశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఉప్పునుంతల



తెలంగాణ ప్రభుత్వం మార్క్ ఫేడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతు ధర కల్పించడం కొరకు వేరుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది దాంట్లో భాగంగానే రైతులందరికీ మద్దతు ధర కల్పించడం లక్ష్యంగా తెలంగాణ మార్క్ ఫెడ్, నాఫేడ్ ఆధ్వర్యంలో వేరుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఉప్పునుంతల మండల పరిసర ప్రాంత రైతులందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగించ ుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సత్తు భూపాల్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంతటి మల్లేష్, మార్క్ఫెడ్ శాఖ అధికారులు, సింగల్ విండో డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, మండల నాయకులు, స్థానిక నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

నల్లమల్ల పులిబిడ్డ రేవంత్‌రెడ్డి

మనసున్న మారాజు మా రేవంతు

- సీఎం హోదా మరిచి అలనాటి మిత్రులతో ముచ్చట్లు..
- గురువులతోనూ మాటామంతి ...
- ప్రత్యేక ఆకర్షణగా తైలం శంకర్ ప్రసాద్
- ఎమ్మెల్యే మెఘారెడ్డి చొరవ పై ప్రశంసల జల్లు
- ముఖ్యమంత్రి స్నేహితురాలు వాకిట శ్రీదేవి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా వనపర్తి లో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అయితే ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక కార్యక్రమాలతో పాటు నివాసమున్న వనపర్తి పట్టణంలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు.అద్దెకు నివాసం ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని ఆత్మీయ పలకరింపతో పాటు చిన్ననాటి స్నేహితులను, గురువులను సైతం ఆప్యాయంగా ఆత్మీయంగా పలకరించారు. ఎవరు ఊహించని రీతిలో సీఎం హోదాను పక్కనపెట్టి రెండు గంటలపాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం కొసమెరుపు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తన చిన్ననాటి మిత్రుడు వనపర్తికి రావడంతో తోటి స్నేహితులు మధురస్మృతులను పంచుకున్నారు. మనసున్న మారాజు రేవంతు అని కొనియాడారు. ఎమ్మెల్యే మేఘరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసి మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు మరోపక్క ఎమ్మెల్యే మేఘా రెడ్డి చూపించిన చొరవ పట్ల పలువురు ప్రశంసల జల్లులు కురిపించారు. ఈ సందర్భంగా తైలం శంకర్ ప్రసాద్ మేనకోడలైన వాకిట శ్రీదేవి చే ముఖ్య మంత్రి కి శాలువాతో సన్మానం చేయించి పరిచయం చేశారు. ఈ సందర్భంగా వాకిట శ్రీదేవి మాట్లాడుతూ 1983-85 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల వనపర్తి నందు నాతోపాటు బైపిసి విద్యను అభ్యసించారన్నారు. ఆ రోజుల్లోనే ఆయనకు స్నేహితులు అంటే చాలా అభిమానం ఉండేదన్నారు. స్నేహితుల కోసం ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తిత్వం, ధైర్యము పట్టుదల సంకల్పం ఆత్మవిశ్వాసంతో పరిస్థితులను సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్లేవారని గుర్తు చేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రము ఏర్పడ్డాక రెండవ ముఖ్యమంత్రిగా మా స్నేహితుడు ఉండడం మంచి పనులు చేస్తుండటం ఆనందపడుతున్నామన్నారు. ఇదే క్రమంలో మేము 14 నెలలుగా తనని అభినందించడానికి సమయం కోసం వేచి చూసమని అది ఆదివారం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కి వెయ్యికోట్ల రూపాయల పనులలో భాగంగా తను చిన్ననాటి మిత్రులు కాలేజీ మిత్రులు అందరికీ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం వేదిక కల్పించిలన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి క్యాంప్ ఆఫీసులో మంచి విందు భోజనం పెట్టించడమే కాకుండా, భోజన విరామ సమయంలో సుమారుగా రెండు గంటల సమయం మాతో కేటాయించి పేరుపేరునా అందరినీ పలకరిస్తూ 40 సంవత్సరాల కింద ఉన్న మా స్నేహితుడు రేవంతు సీఎం అయినప్పటికీ కూడా కించిత్ సీఎం హెూదా చూపకుండా కాలేజీలో ఎలా ఫ్రెండ్స్ తో మాట్లాడేవారో అంతే ఆత్మీయంగా అభిమానంగా ఆప్యాయతగా మాట్లాడి మా అందరిని ఆనందపరిచాడన్నారు. మా జీవితానికి మరచిపోని మధురానుభూతులను అందించిన విషయంలో కూడా గొప్ప వ్యక్తిత్వాన్ని సింప్లిసిటీ ని ప్రదర్శించారాన్నారు.మాతో కలిసి పంచుకున్న ఆప్యాయత, ఆనందము వెయ్యిసార్లు పొగిడినా సరిపోదన్నారు. మా స్నేహితుడు అప్పుడు గొప్ప వాడే ఇప్పుడు గొప్పవాడే అని మనసున్న ముఖ్యమంత్రి రుజువు చేసుకున్నాడన్నారు. నాకు మరో అరుదైన అవకాశాన్ని కల్పించి తనతో పాటు భోజనం చేస్తూ కొన్ని విషయాలను చర్చించే అవకాశాన్ని మా ఫ్రెండ్ సీఎం కల్పించారు .నేను ఉపాధ్యాయురాలిగా మా విద్యార్థుల టెక్స్ట్ బుక్స్ క్వాలిటీని పెంచమని మరియు మాకు ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన జూనియర్ లెక్చరర్ల డైట్ లెక్చరర్ ప్రమోషన్లను ఇవ్వమని కోరడం జరిగిందన్నారు. అట్లాగే 20 ఏళ్లుగా ఆగిపోయిన పిఈటిల భాషా పండితుల అప్రిడేషన్ టీచర్స్ ల బదిలీలను చేసిన యువ ముఖ్యమంత్రిగా 23 వేల ఉపాధ్యాయుల అభిమానానికి పాత్రుడైన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఇంకా చాలా విషయాలపై సరదాగా ముచ్చడించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నేను జడ్.పి.హెచ్.ఎస్ అన్నారంలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నా నేను వాకిట శ్రీదేవి తెలిపారు. ఈ అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నందుకు గర్వపడుతూ సీఎం రేవంత్ కు అభినందనలు తెలిపారు. నా మేనమామ తైలం శంకర్ ప్రసాద్ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా వనపర్తి లో పరిచయం అక్కర్లేని వ్యక్తి చొరవ తీసుకొని నాకు ఇంతటి అవకాశాన్ని కలిగించారని గుర్తు చేశారు.

వినికిడి లోపాలను ముందే నివారించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్



నవతెలంగాణ- బిజినేపల్లి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి ప్రపంచ వినికిడి దినోత్సవ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పాలెం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ 5 జ్ఞానేంద్రియాలలో చెవులు అధిక ప్రాముఖ్యత కలవని తెలిపారు. మన చెవులు శబ్దాన్ని 130 డేసిబిల్స్ వరకు వినగలుగుతాయి.70 డేసిబుల్స్ శబ్దం మనకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. వాహనాల, బాణసంచా, లౌడ్ స్పీకర్ శబ్దము 200 డేసిబుల్స్ వరకు వుంటుంది. వినికిడి లోపాలు పుట్టిన శిశువుల్లో జన్యుపరమైన కారణాల వల్ల వస్తాయని, వాటిని తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స చేయడం ద్వారా వినికిడి లోపాలని అధిగమించవచ్చు. ప్రస్తుతము ప్రతి ఒక్కరూ హెడ్ ఫోన్స్, ఇయర్ ఫోన్స్ ఎక్కువగా ఎక్కువగా వినియోగిస్తున్నారు . దీనివల్ల వినికిడి లోపానికి గురయ్యే అవకాశం చాలా వరకు ఉంది. చెవిలో అనవసరంగా దూది పుల్లలు, కట్టెపుల్లలు వాటిని వినియోగించి చెవి గుమిలిని తీయడం వల్ల కర్ణభేరికి గాయం అయ్యి వినికిడి లోపానికి గురవుతారు. కావున చెవిలోని గుమిలిని పుల్లలతో శుభ్రపరిచాల్సిన అవసరం లేదని, చెవులు వాటంతట అవే శుభ్రపరచుకుంటాయని, చెవిలో నీరు పోకుండా చూసుకోవాలి, చెవిలో చీము కారడం, చెవి నొప్పి తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు పాటించడం వలన వినికిడి లోపాలని నివారించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి కే .విజయ్ కుమార్, పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఈఓ బాదం రాజేష్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వకర్మ స్కీం అర్హులకు అచ్చంపేటలో ప్రారంభించాలి



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం కేంద్రంలో సోమవారం ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మండలంలో దాదాపుగా 1000 మంది విశ్వకర్మ యోజన స్కీంకు అర్హులై ఉన్నా గాని 100 కిలోమీటర్ల దూరంలో ఉండి అసౌకర్యకంగా, దూరపు ప్రయాణం భారం పడుతుందని ఒకవేళ అక్కడికి చేరుకున్న అక్కడ ఉన్న సిబ్బంది టైలరింగ్ శిక్షణకు అనుమతి ఇవ్వడం లేదని ఇచ్చినా గాని భోజనం, వసతి ఇవ్వడం లేదు కనుక ఉన్నత అధికారులు స్పందించి టైలరింగ్ కేంద్రాన్ని అచ్చంపేటకు మార్చాలని విశ్వకర్మ యోజన అర్హుల తరఫున బిజెపి కార్యకర్తలు మేడమని రాజు ,రమేష్ ,శేఖర్, శివ తదితరులు వినతి పత్రం అందజేశారు.

తెలంగాణ ఉద్యమ కారుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరమర్శా

నవతెలంగాణ -తిమ్మాజిపేట



మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండురంగ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సోమవారం ఇప్పలపల్లి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అప్పాజీపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి తల్లి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. ఇప్పలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పురుషోత్తం ఇటీవల మొక్కజొన్న మిషన్ లో పడి కుడిచేతి వేలు కోల్పోవడంతో వారిని పరామర్శించారు. అయన వెంట పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి నాయకులు జైపాల్ రెడ్డి వేణుగోపాల్ గౌడ్ స్వామి హుసేని వెంకటేష్ మురళి సత్యం రాఘవచారి ప్రశాంత్ రమాకాంత్ తదితరులు వున్నారు.

ప్రజా సమస్యలపై అధ్యయనం

నవతెలంగాణ-ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం కేంద్రంలో ఎస్సీ కాలనీలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తున్న సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు సోమవారం ప్రజా సమ స్యలను తెలుసుకుంటూ అధ్యయనం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు పెద్దన్న తలసాని అనిల్ రెడ్డి..

- కాంగ్రెస్ మండల నాయకులు.

నవతెలంగాణ-ఊరుకొండ



ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు.. పేద ప్రజల పెద్దన్న.. జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. సోమవారం ఊరుకొండ మండలం రేవల్లి గ్రామానికి చెందిన నిరోషా (25) మరియు మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడుగుల రాములు(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం. ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న.. పేద ప్రజల పెద్దన్న.. జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ.. తన వంతు సహాయముగా ఒక్కో కుటుంబానికి 5వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ చిన్నయ్య, ఐదయ్య, చిన్న హుస్సేన్, రాములు, ఏరోజు మరియు రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల వెంకటయ్య, రంగా తారకేష్, పెద్ద జంగయ్య, పోలే జంగయ్య, జుట్టు జంగయ్య ,బలరాం,బాలనాగయ్య, వెంకటయ్య, శివుడు, పోలే కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- వెల్దండ ఉప తహసీల్దార్ కిరణ్ కుమార్



నవతెలంగాణ వెల్దండ

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్దండ ఉప తహసీల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం వెల్దండ తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను ప్రజావాణిలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును పరిష్కరించేందుకు అధికారులతో కలిసి పనిచేస్తామన్నారు.కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

లక్షలలో ఖర్చు.. ప్రజాధనం వృధా



నవతెలంగాణ -తాడూరు

తాడూరు మండల కేంద్రంలో లక్షల్లో ఖర్చు, ప్రజాధనం వృధా, బస్టాండ్, మరుగుదొడ్లు, ప్రారంభానికి నోచుకోని తాడూరు బస్టాండు, పాలకులు నిర్లక్ష్యం వలన ప్రారంభానికి నోచుకోకుండా ఉండటం వలన తాడూరు మండల ప్రజలకు ప్రయాణికులకు బస్టాండ్ కు వచ్చినంక మలమూత్రాలు చేయడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొ ంటున్నారు. ప్రతి శనివారం నిర్వహించే సంత అత్యధికంగా వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వస్తుంటారు. బస్టాండ్‌ను మరుగుదొడ్లు లను వెంటనే ప్రారంభించాలని కోరారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహిళలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) నాయకులు మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు

కృష్ణానది తీరం వెంబడి పచ్చని పసిడి సిరులు

- దాదాపుగా 1500 ఎకరాల భూమి సాగు,
- తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి




నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలంలో దాదాపుగా ఐదు నుంచి ఆరు నెలలు నీటిలో మునిగి ఆ తర్వాత తేలేటటువంటి ఈ బంక మట్టి భూములు ఎటువంటి నీటి ఆధారం లేకుండా మరియు రసాయనక మందుల ఉపయోగం లేకుండానే పంట దిగుబడిని పొందవచ్చు అని స్థానిక రైతులు తెలియజేస్తున్నారు. తక్కువ ఖర్చుతో శ్రమ కూడా తక్కువ మోతాదులు ఉపయోగించి లాభాలను అర్జించవచ్చని నది నిండుకుండలా ఉన్నప్పుడు చేపల వేట కొనసాగించి మరియు ఆ నీటి ఆధారంతో పంటలు పండించుకుంటామని ఎండాకాల సమయంలో నీరు తగ్గుముఖం పట్టడంతో తెలేటటువంటి భూములపై కూడా ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తుంటారు. కొందరు రైతులు ఆయిల్ ఇంజన్లు తదితర పరికరాలను వాడి నీటిని కూడా తమ పంట పొలాలకు అందించుకుంటుంటారు. అలా చేయడం ద్వారా తాము మరింత దిగుబడిని పొందుతామని వారు భావిస్తారు. మరికొందరు ఎటువంటి నీటి ఆధారం లేకుండానే తమ పంటలను సాగు చేస్తారు. ఇందులో భాగంగా జొన్న, శెనిగలు, నువ్వులు తదితర పంటలను పండిస్తూ దిగుబడి పొందుతారు. నీటికి నది తీరానికి చేరువగా ఉన్నటువంటి రైతులు మినుములు మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసి మూడు నుంచి నాలుగు సార్లు ఆయిల్ ఇంజన్ల ద్వారా తమ పంట పొలాలకు నీటిని అందించుకుంటూ దిగుబడిని పొందుతారు.

మండలంలోని కృష్ణ నది తీర ప్రాంతాలైన మంచాలకట్ట మల్లేశ్వరం జటప్రోలు గ్రామ పరిధిలో ఉన్నటువంటి నీటి మునక భూములు పచ్చని పైరును కప్పుకున్నట్టు రూపుదిద్దుకుంటున్నాయి. దాదాపుగా ఆరు నెలల కాలం నిండుకుండలా కనిపించేటటువంటి కృష్ణమ్మ తల్లి ఫిబ్రవరి మాసంలో తగ్గుముఖం పడుతుంది. దాంతో గ్రామాల్లో ఉన్నటువంటి రైతులు నీటి మునకు భూమిని పండించుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తుంటారు.

రసాయన మందుల అవసరం లేదు



దాదాపు 5 నుంచి 6 నెలల పాటు భూమి కృష్ణా నది లోపల ఉండటం ద్వారా పంట సాగు సమయంలో నీరు లేకున్నా పంట సాగు సాధ్యమవుతుంది. రసాయన మందుల అవసరం కూడా అంతలా ఉపయోగం ఉండదు.

రఘు . రైతు, మంచాలకట్ట గ్రామం

పడిపోయిన కూరగాయల ధరలు

నవ తెలంగాణ - చారకొండ



చారకొండ మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు ఆరుతడి పంటలుగా కూరగాయల పంటలను సాగు చేశారు. రైతులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కూరగాయల పంటలను ఎక్కువగా సాగు చేయడంతో ధరలు తగ్గాయి దీంతో రైతులు కూరగాయలను మార్కెట్ కి తీసుకు వెళ్ళకుండ అలాగే వదిలేశారు. కూరగాయల ధరలు ఎక్కువగా లేకపోవడంతో కొంత మంది రైతులు పంటలను తొలగించారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
మంగళవారం మార్చి 04, 2025 www.navatelangana.com

ప్రజావాణికి 25 ఫిర్యాదులు



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.ఓ రాంచందర్, ఏ.ఓ జయసుధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ విభజన హామీలను..

గాలికొదిలేసిన కేంద్రబడ్జెట్ : సీఐటీయూ

నవతెలంగాణ - మక్తల్

బయ్యారాం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ప్రాజెక్టులకు జాతీయ హోదా, హై స్పీడ్ రైల్వే లైన్ తదితర కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చేందుకు ఈ బడ్జెట్‌లో ప్రస్తావించలేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకట్రామరెడ్డి , జిల్లా కార్యదర్శి బాల్‌రామ్‌లు విమర్శించారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో మార్కెట్ యార్డ్‌లో సీఐటీయూ , వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆద్వర్యంలో సీఐటీయూ జిల్లా నేత గోవింద్ రాజ్ అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సుకు వారు ముఖ్యవక్తలుగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ రంగంలో సబ్సీడీల తగ్గింపు, జాతీయ గ్రామీణ ఉపాధికి సరిపడు నిధులు కేటాయించపోవడం దారుణమన్నారు . ఆకలి సూచిలో భారత దేశం 105 వ స్థానంలో ఉందని, సేంద్రియ పంటలకు వెళ్లితే పంటకు దిగుబడి తగ్గుతుందన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశవ్యాప్తంగా లక్షమంది రైతుల ఆత్మ హత్యలు జరిగాయని అన్నారు. వ్యవసాయ పరిశోధనను ప్రైవేట్ వారికి అప్పజెప్పేందుకు నిర్ణయించినారని, ఉపాధి హామీ పథకంకు అరకొర నిధులు రూ.86 వేల కోట్లు కేటాయించారని, కనీసం రూ.3 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామిక వేత్తలకు 22 శాతం పన్ను ఉద్యోగస్తులకు మాత్రం 30 శాతం పన్ను వేస్తున్నారన్నారు. దేశంలో ఒకశాతం మంది సంపన్నుల చేతిలో 40 శాతం సంపద కేంద్రీకరించబడిందన్నారు. బీమా కంపెనీలకు 25 శాతం పంటల బీమా డబ్బులు వెళ్తున్నాయని విమర్శించారు . 100 మంది నుంచి 200 మంది బిలియనీర్లు అయ్యారే తప్పా దేశంలో పేదరికం నిర్మూలించబడలేదన్నారు. అంతర్జాతీయంగా 18 శాతం ముడి చమురు రేట్లు తగ్గినా పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గడం లేదన్నారు. మిర్చి ధర క్వింటాల్ కు రూ.50 వేల నుంచి రూ.15 వేలకు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి ధరలు తగ్గాయి. ధరల స్థిరీకరణ నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పప్పు, నూనెలు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయని, 14 రకాల నిత్యావసర సరుకులను చౌక ధర దుకాణాల ద్వారా అందించాలని అన్నారు . కార్మిక కనీస వేతనం,ఉద్యోగ భద్రత,ప్రమాద బీమా సౌకార్యాలపై పట్టించుకోలేదన్నారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు , మెప్మా ఆర్పీల యూనియన్ జిల్లా నాయకులు జ్యోతి, ఆశా యూనియన్ నాయకులు గోవిందమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు నర్సింహ, నయ్యుం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యశోద, ఎల్లప్ప, శివ, వెంకటేష్, ఆంజనేయులు, అశోక్ పాల్గొన్నారు.



కోటకొండను మండలంగా ప్రకటించాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్

నవతెలంగాణ - నారాయణపేట

అన్ని అర్హతలు ఉన్న కోటకొండ గ్రామంను మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి మాట్లాడుతూ గత నెలలో సీఎం ఎ.రేవంత్‌రెడ్డి పేట పర్యటన సందర్భంగా కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా సీఎం నోటీ నుంచి ప్రకటిస్తానని అనేక సందర్భాల్లో స్థానిక ఎమ్మెల్యే పర్నికరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అనేక సందర్భాల్లో మీడియా ముఖంగా బహిరంగంగానే ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాల్సి ఉండే అని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశను నిరాశ పరిచారన్నారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, నారాయణపేట జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలోని పెద్ద గ్రామపంచాయతీ అయిన కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని కోటకొండను మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు చేపడ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలి దాము, సలీం, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చట్ట వ్యతిరేకం

- ఇష్టానుసారం సర్క్యులేట్ చేస్తామంటే చట్టం చూస్తూ ఊరుకోదు ..
- ఎమ్మెల్యే పరువును భంగం కలిగించే వారిని బజారుకీడుస్తాం
- దోషులను పట్టుకోవడంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరి తగదు
- మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - మక్తల్

బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకుడు, చిన్న స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన బీసీ వర్గానికి చెందిన డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఎదుగుదలను చూసి ఓర్వలేకే, త్వరలోనే మంత్రి పదవి దక్కుతుందన్న అక్కసుతోనే ఆయనను అడ్డుకోవడానికి పనిగట్టుకుని ఆయన మీద అసత్య ప్రచారాలు చేస్తూ రహస్య పత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు విడుదల చేస్తున్నారని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఏ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ కుమార్, నాయకులు కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గతంలో ఎమ్మెల్యే టికెట్ దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు ఆయన దగ్గర డబ్బులు లేవని, ఆయన ఎమ్మెల్యేగా గెలవలేడని అసత్య ప్రచారాలు చేసి ఆయన్ని నిందించారని, తాజాగా ఆయన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇప్పుడు డబ్బులు భారీ స్థాయిలో పెట్టుకుంటున్నారని నిందలు వేస్తున్నారని, అతి త్వరలో ఆయనకు మంత్రి పదవి రాబోతుందని, వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తే నియోజవర్గంలో తమకు రాజకీయంగా భవిష్యత్తు ఉండదనే అక్కసుతోనే కొందరు రహస్యంగా ఎమ్మెల్యే పేరు మీద అసత్య ప్రచారాలతో కరపత్రాలు విడుదల చేస్తున్నారని అన్నారు. పుట్టుకతోనే వాకిటి శ్రీహరి 130 ఎకరాల ఆస్తిపరుడని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత 100 ఎకరాలను ఆయన పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. గత 18 సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం 14 నెలలోనే చేసి చూపించారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 18 రోజుల్లోనే సంగం బండ కెనాల్ బండరాయిని పగలగొట్టేందుకు రైతుల ఖాతాలో కోట్ల రూపాయల నిధులు జమ చేశారని గుర్తు చేశారు. మక్తల్ నియోజవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటుతో పాటు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న డయాలసిస్ సెంటర్ ను తాజాగా ప్రారంభించుకున్నారని గుర్తు చేశారు. దీంతో పాటు నియోజవర్గంలో దాదాపు రూ.170 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, 150 పడకల ఆసుపత్రిని అతి త్వరలో ప్రారంభించుకునేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అదేవిధంగా దాదాపు 30 సంవత్సరాలకు పైగా ప్రజల డిమాండ్ లో ఉన్న మక్తల్ - పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంతో ఉట్కూరు పరిసర ప్రాంతాల్లో సాగుభూములకు సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాన్ని ఇప్పటికే సీఎం శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. యాసంగి సీజన్లో రైతులు సాగు నీళ్లకు ఇబ్బందులు పడుతుంటే కర్ణాటక ప్రభుత్వం ,అక్కడి సీఎం సిద్ధిరామయ్యతో మాట్లాడి దాదాపు 5 టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయించిన అపర భగీరథుడు ఎమ్మెల్యే అని అన్నారు. అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడం కూడా చట్ట విరుద్ధమని, పోలీసులు వారి పని వారు చేసుకుంటారని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, చట్ట వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు సర్క్యులేట్ చేసిన వారిపై నర్వలో పోలీసులు చర్యలు తీసుకున్నారని, దీనిని బీజేపీ నాయకులు తప్పు పట్టడం సరికాదని సూచించారు. భవిష్యత్తులో బీజేపీ అగ్రనేతలపై సోషల్ మీడియాలో ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే వారు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా ఎలాంటి అసత్య ప్రచారాలు ఏ పార్టీకి చెందిన వారు సైతం సర్క్యులేట్ చేయకూడదని సూచించారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబ సభ్యుల పైన గుర్తు తెలియని వ్యక్తులు చేస్తున్న కుట్రలను అతిత్వరలో పోలీసులు బయటపెడతారని, అందుకు వారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోలీసులకు ఇప్పటికే రహస్య పత్రాలపై ఫిర్యాదు చేసినా దోషులను వెతికి పట్టుకోవడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని, ఇది ఎంత మాత్రం సరి కాదని, వెంటనే పోలీసులు విచారణ చేపట్టి దోషులను త్వరగా గుర్తించాలని కోరారు. సోషల్ మీడియాతో పాటు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సైతం వాస్తవాలను తెలుసుకొని ప్రచురించాలని సూచించారు. సోషల్ మీడియాతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా .. ఏ వేదిక పైన అయినా అభివృద్ధిపై చర్చించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు కాంగ్రెస్ నాయకులం తాము అంతా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యేకు సమిష్టిగా మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గా యత్రి అనిల్, గొల్లపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్, ఆడం శ్రీనివాసులు, వాకిటి శ్యామ్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్ , శ్రీనివాసులు, రంజిత్ రెడ్డి, నేత లు రాయికోడ్ ఆనంద్, హేమ సుందర్, శంషుద్దీన్, గడ్డం రమేష్, వాకిటి హనుమంతు, ఓబ్లేష్, చెన్నయ్య గౌడ్, కర్ని దత్తు, బహదూర్, గుంతలి రవి,నాగరాజ్, అశోక్ గౌడ్, నీలాగౌడ్, ఆనంపల్లి రమేష్, శేఖర్, బ్యాగరి సురేష్,మెకానిక్‌రాము,బోయనరసింహ పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 5 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలా ంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారు లకు ఎస్పీ సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టు కోరాదని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికా రులు బాధితులు తీసుకొచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచిం చారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పిం చాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగు తున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల అందజేత



నవ తెలంగాణ - ఊట్కూర్

లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట టౌన్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అమీన్ పూర్ గ్రామానికి చెందిన కీ.శే నర్సాపొల్ల నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, రామిరెడ్డి, పారిజాత లు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. చదువుకు ఉపయోగపడే పరికరాలను పంపిణీ చేశారు . ఈ విదంగా వీరు దాతల రూపకంగా ఇచ్చిన ప్యాడ్లు, పెన్నులు, స్కేలు విద్యా ర్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల ప్రధానో పాధ్యాయులు కుసుమ తెలిపుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి స్థానిక గ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు లిఖీ రఘు,మహేష్ క్లబ్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హాస్టల్ వార్డెన్ జన్మదినం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో సోమవారం సాయంత్రం హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి జన్మదినం వేడుకలను హాస్టల్ విద్యార్థులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఈ సందర్భంగా వార్డెన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం విద్యార్థులు విద్యార్థుల మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్‌తో పాటు హాస్టల్ విద్యార్థులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ - చారకొండ

చారకొండ మండలంలోని గోకారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణలకు ముగ్గు వేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు నారోజు లింగాచారి మాట్లాడుతూ పేదలకు పక్క ఇంటి నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నాయకులు దామర్ల వెంకటయ్య మాట్లాడుతూ అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికీ ఇల్లు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయ కులు అశోకు, శీను, రామస్వామి పంచాయతీకార్యదర్శి చెన్నకేశవులు పాల్గొన్నారు.

జీ.పీ కార్మికుల..

పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - నారాయణపేట

పెండింగ్‌లో ఉన్న జీ.పీ కార్మికుల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ. వెంకట్రామరెడ్డి, బాల్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీ పరిధిలో పనిచే స్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న గత నాలుగు నెలలుగా వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలలుగా వేతనాలు అందక పోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని , ఈ విషయమై డీపీఓ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన జిల్లా అధికారి రెండు మూడు రోజుల్లో కార్మికుల ఖాతాలలో వేతనాలు పడే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

పదో తరగతి పరీక్షలకు 39 కేంద్రాలు



నవతెలంగాణ - నారాయణపేట

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 2025 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 39 కేంద్రాలు ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మొత్తం మీద 7,637 మంది రెగ్యులర్‌విద్యార్థులు , 65 మంది విద్యార్థులు వన్స్ ఫెయిల్డ్ అయిన అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 39 చీఫ్ సూపరింటెండెంట్లు, 39 డిపార్ట్మెంటల్ అధికారులు, 6 మంది సి కస్టోడియన్లు 3 ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందిని నియమించినట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎక్కడ కూడా రూల్స్ కు విరుద్ధంగా పని చేయరాదని, నియమ నిబంధనలు అతి క్రమించ కుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అమ్మాయిలను ఫ్రిస్కింగ్ చేయటానికి ప్రతి సెంటర్లో ప్రత్యేకమైన కేబినెట్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. సీఎస్, డీవోలు, ఇన్విజిలేటర్ మొబైల్ ఫోన్లు స్మార్ట్ వాచెస్ తీసుకుని రాకూడదని, పరీక్ష రాస్తే అభ్యర్థులను కూడా ఎలక్ట్రానిక్ గార్డెన్స్ అనుమతించ కూడదని సూచించారు. ఎగ్జామినేషన్లో పాలుపంచు కునే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని, పరీక్షలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కృష్ణ రెడ్డి, బాలాజీలు, ఏసీజీఈ అంజనేయులు, సీఎంఓ, డీసీఈబీ సెక్రటరీ రాజేంద్ర కుమార్, యాదయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా ఉన్నత పాఠశాల జాజాపూర్ నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్ గా అక్షిత 10వ తరగతి, అడిషనల్ కలెక్టర్ అఖిల్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలకృష్ణ, శివాజీ, మండల విద్యాధికారి జగదీష్, ప్రధానోపాధ్యాయురాలు గా పల్లవి, విధులు నిర్వర్తించారు. 65 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా బోధించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ, మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, శశిరేఖ, శ్రీదేవి, నిర్మల, నరసింహ, ప్రతాప్ నర్సిములు, శిరీష, రఘురాం రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనులకు భూమిపూజ



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అండర్ డ్రైనేజ్ పనులకు భూమి పూజ ప్రారంభించారు. ఏఈ ప్రవీణ్ మాట్లాడుతూ లక్ష 90 వేల రూపాయలతో జనరల్ నిధుల నుంచి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, పీ రామకృష్ణారెడ్డి, జి గోవర్ధన్ ,ఆంజనేయులు ఎల్ రాములు, పీ.రఘు, జే శ్రీనివాసులు, ట్రైసన్ రఘు కే నాగరాజు, కట్టప్ప, రఘుపతి రెడ్డి, డీ.ఎల్లప్ప, కాలనీవాసులు కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి



నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో 167 వ జాతీయ రహదారి పై వీధిలైట్లు పనిచేయడం లేదని మరికల్ యువక మండల ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కొండన్న, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి పై చీకటిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, త్వరలో జాతీయ రహదారి పైన వీధిలైట్లు వెలిగేటట్లు సంబంధిత అధికా రులను ఆదేశించి ఐమాక్స్ లైట్ వెలిగేటట్లు త్వరలో చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై అధికారులకు వినతి పత్రం పంపిస్తామని త్వరలోనే లైట్లు వెలిగేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువక మండల అధ్యక్షులు నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు, గేసుదాస్, పీ. అంజప్ప, పీ. శేఖర్, కె వెంకటేష్, ఇంతియాజ్ ఎస్.నవీన్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం మార్చి 04, 2025 www.navatelangana.com

ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు

- డీఎస్పీ మొగులయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ వై. మోగిలయ్య అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్పీ టి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. డీఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 8 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూ వివాదాలు, కుటుంబ అస్తి పంపకాల తగాదాలు, సైబర్ మోసాలు, వేధింపులు , ఇతర అంశాల పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొనీ వెంటనే రిపోర్ట్ పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో గద్వాల, ఆలంపూర్,శాంతినగర్ సీఐలు టీ.శ్రీను, రవి బాబు, టాటా బాబు పాల్గొన్నారు.

నేతన్నకు చేయూతలో అవకాశం కల్పించండి

- కొత్తపల్లి చేనేత కార్మికులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కొరకు ప్రవేశపెట్టిన నేత్తన్న కు చేయుత థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో తమకు అవకాశం కల్పించాలని కొత్తపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికులు కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో గట్టు మండలం కొత్తపల్లి గ్రామ చేనేత కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మీలాంటి యువత చేనేత వృత్తిని చేస్తున్నందుకు చాలా సంతోషం అని, మీలాంటి యువకులు ముందుకు వచ్చి చేనేత పరిశ్రమను బలోపేతం చేయాలని కులవృత్తులను కాపాడాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మీలాంటి యువకులకు మునుముందు మంచి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు మోహన్, వీరేష్, హెూసూరు శ్రీరామ్ కుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అపార్‌ను త్వరగా పూర్తి చేయాలి : హెచ్‌ఎం



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని హెడ్మాస్టర్ ,డీ సీ ఈ బీ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , ఎంపీయూపీఎస్ చిన్న పాడు, ప్రాథమిక పాఠశాలల్లో సోంపురం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని, పాఠశాలలోని ఎఫ్ ఎల్ ఎన్, అపార్, బోధన అభ్యసన అంశాలను పరిశీలించారు. అపార్‌ను త్వరగా పూర్తి చేయాలనీ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, వారానికి 3 గుడ్లు, మూడు రోజులు రాగిజావా విద్యార్థులకు క్రమం తప్పక అందచేయాలనీ ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ఖమ్మం పాడ్ గ్రామంలోని శివాలయం , ఆంజనేయులు స్వామి దేవాలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు. శివాలయం , అంజనేయులు స్వామి నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణికి గ్రామస్తులు, నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో, మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, జములమ్మ ఆలయం కమిటీ డైరెక్టర్ రాధారెడ్డి, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన రైతుకు రైతు బీమా నమోదు



నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వేముల శివుడు గౌడు గత నెల లో అనారోగ్యంతో మృతి చెందాడు. శివుడు పేరిట వ్యవసాయ భూమి ఉండడంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న రైతు బీమా లో లబ్ధిదారులుగా ఉన్నాడు. వెల్దండ వ్యవసాయ శాఖ అధికారి శోభారాణి, గ్రామ విస్తీర్ణ అధికారి గణేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం శివుడు గౌడు ఇంటికి వెళ్లి భీమా నమోదు చేశారు. శివుడు గౌడ్ బీమా లో భార్య కృష్ణవేణి నామినిగా ఉండటంతో ఆమె బ్యాంక్ అకౌంట్ తో పాటు ఆధార్ కార్డ్ సేకరించి వ్యవసాయ శాఖ యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రభుత్వం ద్వారా త్వరలో నామిని అకౌంట్లో రూ. 5 లక్షల బీమా డబ్బు జమ అవుతుందని పేర్కొన్నారు.

సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాల యంలోని సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చేసిన ప్రజల నుంచి వారి సమస్యలపై 35 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు లతో కలసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి నమ్మకంతో వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు..

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

సాగునీరందేలా చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి సూచించారు. సోమవారం యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్‌కు అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సీఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు



ఇబ్బందులు ఏర్పడే మండలాల వారీగా తహసీల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను రెగ్యులర్‌గా చెక్ చేయాలని, జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్‌లను తనిఖీ చేసేందుకు టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ట్రాన్స్కో చీఫ్ ఇంజనీర్ భాస్కర్, ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్‌బాషా పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు

నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ మండల పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవ దాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు డిమాండ్ చేశారు. సోమవారం అలంపూర్ మండల పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవో పద్మావతి కి పలు డిమా ండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లా డుతూ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించి పూర్తిస్థాయిలో ఉపాధి హామీ పనులు జరిగేటట్లు చూడాలని, గ్రామసభ తీర్మానం చేసిన పనులు రైతుల పొలాలలో గులకరాలు ఏరాడం, మట్టి కట్టలు కట్టడం, కంప చెట్లు తొలగించడం కాలువలలో సిల్టు పనులు కూలీలతో చేయించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులు చెక్ డ్యాములు కట్టడం లాంటి పనులు ఈ ప్రాంతంలో లేవని ఆ పేరుతో ఉపాధి కూలీలను ఉపాధి పనులకు దూరం చేసే ఆలోచనలు ప్రభుత్వం మానుకో వాలని అన్నారు. ప్రతి ఉపాధి కూలికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, రోజు కూలి ఆరు వందలు ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని కోరారు. మున్సిపాలిటీలలో కూడా ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది ఉపాధి కూలీలు ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ కూలీలకు 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. దేశం లో ఉన్న ఉపాధి కూలీలకు రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని, ఉపాధి కూలీలకు పనిముట్లు



గడ్డపార, తట్ట, బిందెలు, డ్రమ్ము, మెడికల్ కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉపాధి హామీ కూలీలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయన్న తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ముఖ్యమంత్రి తన స్థాయిని మరచి వీధి రౌడీలా దిగజారుడు భాష మాట్లాడిన రేవంత్ రెడ్డి వెంటనే కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలనీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. ఆదివారం వనపర్తి సభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఏం చేశావని ప్రగల్బాలు పలుకుతున్నావని ప్రశ్నించారు. కేసీఆర్‌ను తిట్టడం తప్పా ప్రజలకు పనికొచ్చే విషయం ఒక్కటి కూడా మాట్లాడడం లేదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న 6 గ్యారంటీలను అమలు చేయడం చేతకాక కేసీఆర్‌ని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్‌కు కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించే కాదు, ఏ ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. 68 శాతం కృష్ణ పరివాహక ప్రాంతం ఉన్న తెలంగాణ, 60 ఏండ్ల పాటు కృష్ణా జలాలు దక్కక అలమటించిందంటే అది ఎవరి పాపం అని ప్రశ్నించారు. బంగారం పండే నల్లరేగడి భూములున్న పాలమూరు జిల్లాను వలస ల జిల్లాగా మార్చిన వంచకులు మీ కాంగ్రెస్ ముఖ్యమంత్రు లేనని అన్నారు. కాంగ్రెస్ హయాంలో మొదలుపెట్టిన కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల సాగర్ లాంటి పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా చేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో నత్త నడక నడిచిన పనులను పరిగె త్తించి పూర్తి చేసింది బీఆర్ఎస్ అని, ఇది పాల మూరులో ఏ రైతును అడిగినా చెబుతారన్నారు. రివర్ వాటర్ పొలాలకు ఇచ్చింది రివర్స్ మైగ్రేషన్ పాలమూరులో జరిగేలా చేసింది బీఆర్ఎస్ అన్నారు. మిషన్ కాకతీయలో భాగంగా మహబూబ్‌నగర్‌లో 1544 చెరువులు, నాగర్ కర్నూల్ లో 2024, నారాయణ్ పేటలో 950, గద్వాల్ లో 563, వనపర్తిలో 1329 మొత్తం 6410 చెరువుల కింద 3లక్షల 22వేలు 579 ఎకరాలు స్థిరీకరించామని పేర్కొన్నారు. 66 చెక్ డ్యాంలు, ఐడీసీ లిఫ్టల కింద మరో 24వేల ఎకరాలు స్థిరీకరించాం అన్నారు. పదే ండ్ల కాలంలో ఒక్క ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోనే దాదాపు 12 లక్షల ఎకరాలకు సాగు నీరంది ంచినట్లు తెలిపారు. పాలమూరు బిడ్డల కష్టాలు తీర్చినట్లు వివరించారు.పదేండ్లుగా పంటలు పండిం చుకున్న రైతులను అడిగితే చెబుతారన్నారు. ఒకవైపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు అడ్డుకోవడానికి కేసుల మీద కేసులు వేసి ఆలస్యమ య్యే టట్టు చేసింది కాంగ్రెస్ నాయకులు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ 90 శాతం పనులు పూర్తి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైంది.. 15 తట్టల మట్టికూడా తీయలేదని అన్నారు. తక్షణమే మిగతా 10 శాతం పనులు పూర్తి చేస్తే పాలమూరు - రంగారెడ్డి జిల్లాలు శస్యశామలం అవుతాయన్నారు. పచ్చి అబద్ధాలు, పిచ్చి సెంటిమెంట్లు నోటికి వచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. కేసిఆర్ అంటే పచ్చని పంటలు, రేవంత్ రెడ్డి అంటే పచ్చి అబద్ధాలు అని ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యధేచ్ఛగా రోజుకు 10వేల క్యూసెక్కులు తరలించుకుపోతున్నడని, ఇదేందని మేము ప్రశ్నిస్తే అడ్డుకోవాల్సింది పోయి, తమ మీద రంకెలు వేస్తున్నారన్నారు. 11000 క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడును 44,000 క్యూసెక్కులకు పెంచడం కోసం ప్రణాళికలను సిద్ధం చేసి 13.9.2005న జీవో నెంబర్-170 ను తెచ్చే కంటే 2 నెలల ముందే 4.7.2005న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి బీఆర్ఎస్ మంత్రులు బయటకు వచ్చి తెలంగాణకు కృష్ణా జలాల్లో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించిన చరిత్ర కేసీఆర్‌ది అన్నారు. పదే పదే కేసీఆర్‌ని 811 టీఎంసీలలో 512 ఆంధ్రకు 299 తెలంగాణకు ఒప్పుకున్నావని తప్పుడు మాటలు మాట్లాడే ముఖ్యమంత్రి తెలంగాణ వచ్చిన మొదటి నీటి సంవత్సరంలో తాత్కాలికి ఒప్పం దాన్ని మాత్రమే చేసుకొని వచ్చే సంవత్సరం నుంచి 50,50 శాతం నీటి కేటాయింపులు ఉండాలని జూన్ 18,19 , 2015లో జరిగిన అంతరాష్ట్ర మీటింగ్ మినిట్స్ చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. కృష్ణ నీటి విషయంలో చంద్రబాబు పై యు ద్ధం ప్రకటించి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని అన్నారు.

సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

- యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను



నవతెలంగాణ - గట్టు

సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ శీను కోరారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే దళిత సామాజిక వర్గానికి చెందిన అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కి ఎమ్మెల్యే కోట కింద ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో దళితులకు సముచిత స్థానం లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి దశ నుంచి 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వ్యక్తిగా రాహుల్ గాంధీ సోనియా గాంధీ నాయకత్వంలో తన జీవితాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీలో తనవంతుగా ముందుకు నడిచిన వ్యక్తి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడకుండా కాంగ్రెస్ జెండాను గుండెలకు హత్తుకున్న వ్యక్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సంపత్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం ఒక్కసారి ఆలోచించి రాష్ట్రంలో ఉన్న దళితుల పట్ల ప్రేమ అభిమానం ఉన్నట్టయితే ఎమ్మెల్సీ దళిత సామాజిక వర్గానికి చెందిన మాదిగలకు ఏఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు. ఏఐసీసీ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీలో పేరు తెచ్చుకున్న నాయకుడిగా దళిత సామాజిక వర్గంలో మచ్చ లేని మనిషిగా , విద్యావంతునిగా ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుక్ను ప్రజా నాయకుడని అన్నారు. పార్టీని తనదైన శైలీలో ముందుకు నడిపించడంలో అధిష్టానానికి తోడుగా నడుచుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతగానో కష్టపడిన అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే ఎమ్మెల్యే కోట కింద సంపత్ కుమార్‌కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత సంఘాలు, దళిత సామాజిక వర్గ మేధావులు రాష్ట్రంలోని మాదిగ కులస్తులు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత బలిగేరి ముక్కరన్న ,రాజు, రాముడు, జయన్న, చార్లెస్ ,శీను పాల్గొన్నారు.

నవ తెలంగాణ - అలంపూర్

ఎమ్మెల్సీ పదవి సంపత్ కుమార్ కు ఇవ్వాలని అలంపూర్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దేవరపోగు నరసింహ మాట్లాడుతూ అలంపూరు మాజీ శాసన సభ్యుడు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కు ఎస్సీ సామాజిక వర్గం నుండి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, ఆయన కాంగ్రెస్ పార్టీలో గత 30 సంవత్సరాల నుంచి పార్టీలో కొనసాగుతూ తనదైన శైలిలో పార్టీకి సేవలు అందించారని, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిత్వం కోసం ప్రయత్నించిన సమయంలోనే తనకు టికెట్ ఇవ్వకపోతే ఎమ్మెల్సీ ఇవ్వాలని సంపత్ కోరినట్టు చర్చ జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం చతిస్గడ్ కి ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారని సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె. ఎల్లన్న, రాముడు, విక్రమ్, రామకృష్ణ, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా ఏదీ..?

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ

గద్వాల జోగులాంబ గద్వాల జిల్లాలోని మొత్తం రైతులు 1,81,919 రైతులు ఉంటే కేవలం 98,839 మందికే రైతు భరోసా పడ్డాయనీ, ఇంకా 83,080 మందికీ ఎప్పుడు ఇస్తారని బీఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పుల్లయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎకరానికి రూ.15,000 ఇస్తానని నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కి , ఇప్పుడు ఎకరాకు రూ.12,000 ఇస్తానని మోసం చేయడం తగదని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 400 పైగా రైతులు ఆత్మహత్యలు. ఈ ఆత్మహత్యలు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలే అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండగా, రైతు భరోసా ఇవ్వకుండా, ఆడబిడ్డలకు నెలకు రూ. 2500 చొప్పున ఖాతాలో వేయకుండా, రూ.4వేల పింఛను వేయకుండా స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను అడుగుతాం అని అన్నారు. ఆరు గ్యారెంటీలు ఏడికి పోయాయని నిలదీసే పరిస్థితి కచ్చితంగా వస్తుందని అన్నారు. తల్లికి అన్నం పెట్ట నోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానని చెప్పిన చందంగా ముఖ్యమంత్రి వైఖరి ఉందని అన్నా రు. బీఆర్ఎస్ పాలనలో నాట్లు వేసేటప్పుడు రైతు బంధు పైసలు పడితే. కాంగ్రెస్ పాలనలో ఓట్ల పుడు మాత్రమే వేయడం రైతులను మోసగించడమే అన్నారు. భవిష్యత్‌లోఇచ్చిన హామీ రుణమాఫీ , రైతు భరోసా కచ్చితంగా వేసే విధంగా చేస్తా మన్నారు. వేయని పక్షంలో కాంగ్రెస్ నాయకులను స్థానిక ఎలక్షన్లలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, కేశన్న, షేఫీ, వీరేష్ పాల్గొన్నారు.